01ATP22F_01ATP22F.qxd 22-07-2023 PM 10:43 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 23 జూలై 2023 పేజీలు : 04

రూ.25 కోట్ల విలువైన.. దేవుని మాన్యాన్ని కాపాడండి

- తప్పుడు పత్రాలతో కబ్జాకు యత్నాలు - మీడియా ముందుకు వచ్చిన దేవాదాయశాఖ ఇఒ

శ్రీఅనంతపద్మనాభస్వామి దేవాలయం

హిందూపురం, జూలై 22 ప్రభాతవార్త

కోట్లాది రూపాయల విలువైన దేవాలయం మాన్యంను కొందరు నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేసేందుకు రెండు రోజుల క్రితం ప్రయత్నించారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ దేవాదాయశాఖ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ కురబ నాగేంద్రుడు మీడియాకు వెల్లడించారు. శనివారం ఉదయం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇఒ మాట్లాడుతూ పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి పక్కన వున్న ప్రసిద్ధ క్షేత్రం శ్రీఅనంతపద్మనాభస్వామి ఆలయానికి సంబంధించి భూమి కబ్జాకు గురవుతోందన్నారు. 1925లో నానెప్ప అనే 77 సంవత్సరాల వ్యక్తి తనకు సంతానం లేనందున శ్రీఅనంతపద్మనాభస్వామి ఆలయానికి తన ఆస్తులను స్వాధీనం చేస్తూ పత్రం వ్రాసించారు. స్థానిక సత్యనారాయణపేటలో ఈ ఆస్తులు వున్నాయి. తన చెల్లెలు కుమారులైన లోచర్ల గంగాధరశాస్త్రి, చెన్నరాయశాస్త్రిలను ట్రస్టీలుగా నియమించారు. ఆ క్రమంలో 1952లో దేవాదాయశాఖ ఆదీనంలోకి ఈ భూమి చేరింది. 1956 జూలై 20వతేదీన 38/1 కింద ఈ స్థలం రిజిస్టర్ అయింది. అప్పటి నుండి ఈ భూమిని మూడేళ్లకు ఒకసారి కౌలుకు ఇస్తూ ఆ వచ్చిన డబ్బుతో అర్చకుల జీతాలు, స్వామివారి దూపదీప పైవేద్యాలు అప్పటి వరకు జరుగుతోందని ఇఒ వివరించారు. ఇదిలా వుండగా ఆరు నెలల క్రితం సత్యనారాయణపేటలోని ఈ ఆస్తి 29/ఎం-7లో 0.78 సెంట్లు, 30/1లో 1.79 ఎకరాలు పక్కనపక్కనే వున్న ఈ భూములకు తప్పుడు పత్రాలను సృష్టించిన కొందరు జెసిబిలను పెట్టి చదును చేస్తూ స్వాధీనం చేసుకునేందుకు యత్నించారు. దీనిపై ఈ ఏడాది జనవరి 3న టూటౌన్ సిఐకి ఫిర్యాదు చేయగా వారు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడంతో కబ్జాపరుల ప్రయత్నాలు ఆగిపోయాయని చెప్పారు. ఆ తరువాత ఆరు నెలల తరువాత ఈ నెల 20, 21తేదీల్లో కొందరు జెసిబితో స్థలాన్ని చదును చేస్తూ దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. దేవుని ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు జరుగుతున్న ప్రయత్నాలను సిఐ, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా వారు స్పందించి స్థలం వద్దకు వచ్చి ఆపివేయించారని చెప్పారు. అంతేకాకుండా ఈ ఆలయానికి సంబంధించిన దేవాదాయశాఖ హక్కు పత్రాలను తీసుకుని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు. పురుషోత్తంరెడ్డి అనే వ్యక్తి ఇదంతా చేయిస్తున్నాడని నజురుల్లా అనే వ్యక్తి స్థలం స్వాధీనానికి ప్రయత్నించారని అన్నారు. భూమి విలువ దాదాపు 25 కోట్ల రూపాయలకు పైగా వుంటుందని అంచనా. స్థానిక కౌన్సిలర్ అయూబ్‌ఖాన్, ఆ ప్రాంతానికి చెందిన హిందువులు ఈ కబ్జా యత్నాలను అడ్డుకునేందుకు స్థలం వద్దకు వచ్చి వారితో వాగ్వివాదానికి దిగారు. పైగా ఆ స్థలానికి డాక్యుమెంట్లు ఏమైనా వుంటే తీసుకరావాలని రివర్స్‌లో వారు ప్రశ్నించడం విశేషం. ఈ మొత్తం తతంగంలో అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకుని హస్తం వుందని సిపిఐ, బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. నిజనిజాలను ప్రభుత్వం నిర్ధారించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.

కబ్జాకు యత్నించిన ఆలయం భూమి ఇదే

మీడియా ముందు పత్రాలను చూపుతున్న దేవాదాయశాఖ ఇఒ

సుపరిపాలనే మా ప్రభుత్వ లక్ష్యం..!

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - తాడిపత్రిలో అభివృద్ధి సమీక్షా సమావేశం

బిందుసేద్యపు పరికరాల సరఫరాకు పచ్చజెండా ఊపుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వేదికపై ఆసీనులైన అమాత్యులు, ఉన్నతాధికారులు, హాజరైన జిల్లా, డివిజన్,మండల స్థాయి అధికారులు

తాడిపత్రి, జులై22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగానే ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఏఎస్ఆర్ పంక్షన్‌హాల్ నందు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి శనివారం ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే,కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నత స్థాయి అధికారులతో సమిష్టిగా చర్చించి తక్షణ పరిష్కారం చూపాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశాల నిర్వహణకు శ్రీకారం చుట్టామని ఆయన అన్నారు. గ్రామాలను ప్రగతి పథంలో నడిపించేందుకు అధిక నిధులు కేటాయించి సహకరిస్తున్నారని, ప్రజలకు పాలన చేరువ చేసేందుకు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల వ్యవస్థలను తీసుకొచ్చారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాల పురోగతి మరింత మెరుగు పడాలని, ఈ సమీక్షా సమావేశంలో చర్చించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యలపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి మంత్రితో చర్చించారు. నాడు-నేడు కింద విద్యాలయాలు, ఆరోగ్య కేంద్రాల్లో సాగుతున్న అభివృద్ధి పనులు,రహదారుల నిర్మాణ పనులు వంటి తదితర అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యలను గుర్తించామని, వీటి పరిష్కారంపై సంబంధిత అధికారులు సోమవారం నాటికి కలెక్టర్‌కు నిర్దిష్ట కార్యాచరణ నివేదికలు సమర్పించాలని మంత్రి సూచించారు. చర్చించిన సమస్యల్లో అత్యధిక అంశాలు నిధుల అవసరం లేకుండా అధికారుల సమన్వయంతోనే పరిష్కరించగలిగినవే ఎక్కువగా ఉన్నాయని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్ల మరమ్మతులు, జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీటి కొళాయిల ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం,నిర్మాణం పూర్తయిన పశువైద్యశాలలు, ఇతర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం,జలకళ,అమృత్‌సరోవర్ పనుల వంటి తదితర అంశాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. సమావేశంలో స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్,ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ గౌతమిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ,ఎస్పీ శ్రీనివాసులు, ఆయా శాఖల పీడీలు, ఆర్డీవోలు రవీంద్ర,మధుసూదన్, తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాల తహసీల్దార్‌లు మునివేలు,అలెగ్జాండర్,లక్ష్మనాయక్,నాగభూషణం ఎంపీడీవోలు రంగారావు,లక్ష్మీనారాయణ,రామకృష్ణ, కుళ్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు

- శ్రీనెట్టికంటి ఆంజినేయస్వామిని దర్శించుకున్న పిజెఆర్ - యాచకులకు దుస్తులు పంపిణీ చేసిన పెరుమాళ్ల జీవానందరెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిజెఆర్ , కసాపురంలో నెట్టికంటి ఆంజినేయస్వామి ఆలయంలో ప్రదక్షణలు చేస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ నెట్టికంటి ఆంజినేయస్వామిని శనివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి దర్శించుకున్నారు. ఆయన చేతుల మీదుగా యాచకులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం జీవానందరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి కావాలని శ్రీ నెట్టికంటి ఆంజినేయస్వామి ఆలయంలో వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైసీపీ పాలనలో అరాచక పాలన నడుస్తోందని ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా భూ దందాలు ఎక్కువయ్యాయన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పామిడి పెన్నానది పెన్నా వంతెన పరిస్థితి చూస్తే కడుపు భగ్గుమంటుందన్నారు. సిమెంట్ పైపులు మీద ప్యాచ్‌లు వేసి మూడు కోట్ల రూపాయలు కొట్టేశారన్నారు. రోడ్లు, బ్రిడ్జి నిర్మాణం పేరు మీద పెన్నానదిలోని ఇసుకను దోచేశారన్నారు. కూలడానికి సిద్దంగా ఉన్న పామిడి కల్లూరు రహదారి, కూలడానికి సిద్దంగాఉన్న రహదారిని ప్రారంబించిన ఎమ్మెల్యే, ఎంపి, మీరు చేసే అన్యాయాలను అడిగే వారు లేరు అనుకున్నారా.. ఇలాంటి నాయకుల దోపిడి దౌర్జన్యాలు ఇంకెన్నాళ్లు ప్రజల ప్రాణాలు లెక్క చేయని అధికారులకు నాయకులకు త్వరలో బుద్ధి చెబుతారన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం నారా చంద్రబాబునాయుడు ఇస్తున్న హామీల పథకాల ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తారన్నారు. మనమందరం కలిసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పట్టుదలే ఆయుధం

- పిహెచ్‌డి పట్టా సాధించిన దినసరి కూలీ సాకే భారతి
- చదువుల తల్లి సాకే భారతికి పలువురి అభినందనలు

డాక్టరేట్ అందుకున్న భారతితో కుటుంబ సభ్యులు

శింగనమల, జులై 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని మారుమూల గ్రామంలో వివాహిత కూలీ నాలి పనులు చేస్తూ పట్టుదలే ఆయుధంగా పిహెచ్‌డి పూర్తి చేసి అందరి చేత ప్రశంసలు అందుకుంది. చదువుకోవాలన్న తపన, నిరీక్షణ, శ్రమించే తత్వం ఉంటే పేదరికం, పెళ్లి, పిల్లలు, కుటుంబ బాధ్యతలు చదువుకు అడ్డురావని నిరూపించింది సాకే భారతి. మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో అత్యంత నిరుపేద కుటుంబం రెక్కాడితేకాని డొక్కాడని పరిస్థితి. ఓవైపు కూలీ పనులు చేస్తూ, మరోవైపు కుటుంబ బాధ్యతలు, ఎన్ని కష్టాలు ఎదురైనా చదువుకోవాలన్న తపన. పిహెచ్‌డి పూర్తి చేసి ప్రొఫెసర్ అవ్వాలన్న కల, పెళ్లై ఓ బిడ్డ పుట్టినా తన కల దిశగా ఆమె అడుగులు వేసింది. తన కలను సాకారం చేసుకోవడం కోసం రాత్రి పగలు కష్టపడి చదివింది. రసాయన శాస్త్రంలో బైనరీ మిక్చర్స్ అనే అంశంపై పరిశోధన చేసి శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా అందుకుంది. నేటి యువతకు మహిళలకు ఆదర్శంగా నిలిచింది. కటిక పేదరికం వెంటాడుతున్నా సరే అవరోధాలను దాటుకుని ఆమె పిహెచ్‌డి చేసే వరకు ఆమెకు అండగా నిలిచాడు భర్త శివప్రసాద్. లక్ష్యం దిశగా సాగుతున్న క్రమంలో ఎన్నో ఎదురు దెబ్బలు తగిలాయి. వాటిని తట్టుకుని అనుకున్న లక్ష్యాన్ని అందుకున్నారు. పట్టుదలే ఆయుధంగా చదివితే పేదరికం సైతం చిన్నబోతుంది అని సాకే భారతి విషయంలో రుజువైంది. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పిహెచ్‌డి పట్టా అందుకోవడానికి తన భర్త, కూతురుతో కలిసి సాకే భారతి వెళ్లారు. పారాగాన్ చెప్పులు, సాదాసీతా చెప్పులతో అలా వేదికపైకి వెళ్లగానే అక్కడున్న పెద్దలు, అతిథులు కూడా ఆమె వేషధారణ చూసి ఆశ్చర్య పోయారు. ఆంధ్రప్రదేశ్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి పట్టా అందుకుంది. ఓ వైపు కూలీ పనులకు వెళ్తూనే ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చదువుతూ 10వ తరగతిలోనే అత్యధిక మార్కులు సాధించింది. నాగలగుడ్డం గ్రామానికి గుర్తింపు తీసుకొచ్చింది. అయితే మేనమామకు శివప్రసాద్‌కు ఇచ్చి వివాహం చేయడంతో ఆర్థికసాయం అంతంత మాత్రంగా ఉండటంతో అక్కడితో చదువుకు అంతరాయం ఏర్పడింది. అయితే కొంత కాలానికి భారతి మనస్సులో మాటను భర్త శివప్రసాద్ తెలుసుకుని తనకు తోడుగానిలుస్తూ కొన్ని రోజులు కాలేజీకి వెళ్తూ, మరికొన్ని రోజులు కూలీ పనులకు వెళ్తూ చదువుతోపాటు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటూ అన్ని పనులు చక్కబెట్టుకుని కష్టపడి చదివింది. తాను కాలేజీకి వెళ్లాలంటే 28 కిలోమీటర్లు ప్రయాణం, రవాణా ఖర్చులు భరించలేని పరిస్థితి 8 కిలోమీటర్ల దగ్గర ఉన్న గార్లదిన్నె వరకు నడిచి వెళ్లి అ క్కడి నుంచి బస్సులో వెళ్లేవారు. అలా కష్టపడి డిగ్రీ, పీజీ మంచి మార్కులతో పూర్తి చేసింది. ఎన్నో కష్టాలను భరించి పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. భారతి జీవితం అంతా కష్టాల మయం. కూలీ పనులకు వెళ్లకపోతే పూట గడవని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో భారతి విజయం వెనుక ఉన్న ఆమె భర్త శివప్రసాద్‌ను కచ్చితంగా ప్రశంసించాల్సిందే. ఒక సాదారణ నిరుపేద కుటుంబానికి చెందిన వివాహిత పిహెచ్‌డి సాధించడంతో రాష్ట్ర వ్యాప్తంగా చదువుల తల్లి సాకే భారతికి పలువురు అభినందనలు తెలుపుతూ అన్ని రకాలుగా అండగా ఉంటామని ఆమెకు ధైర్యాన్ని ఇవ్వడం, సంతోష దగ్గ పరిణామమని చెప్పుకోవచ్చు. ఈమె జీవితం నేటి ఎందరో యువతీ యువకులకు స్ఫూర్తిదాయకం.

పశువులకు గడ్డి మోసుకొస్తున్న భారతి

ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాపు

గుమ్మగట్ట,జూలై 22,ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కోనియాడారు.శనివారం మండలంలోని రంగసముద్రం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశ పేట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు.ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో ఏఏ వర్గాలకు అందుతున్నాయి అనే అంశంపై ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నేరవేరుస్తున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కోనియాడారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీని గెలిపించి టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని కాపు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి,ఎంపీపీ భవాని,జడ్పిటిసి మహేష్,వైస్ ఎంపీపీ రామకృష్ణ,తహశీల్దార్ బ్రహ్మయ్య,జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గౌని లక్ష్మికాంతరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు,పల్లకి రెడ్డి,బిటిపి వన్నూరస్వామి, రాజు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష

- ప్రజలకు చేరువగా జగనన్న సురక్ష - జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

సర్టిఫికెట్లను పంపిణి చేస్తున్న కలెక్టర్

గోరంట్ల,జూలై 22,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా అందిస్తున్న పౌర సేవలు జగనన్న సురక్ష కార్యక్రమం లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.శనివారం గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామ సచివాలయం -1 నందు జగనన్న సురక్ష కార్యక్రమం లబ్దిదారులకు వివిధ దృవ పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా

మిగతా 2లో...

నేటి నుండి రాప్తాడు నియోజకవర్గంలో మహాశక్తి చైతన్య యాత్ర

- ముత్తవకుంట్ల నుండి యాత్రను ప్రారంభిస్తాం - మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ మహాళా శక్తి ఏంటో చూపించే సమయం వచ్చిందని ఇక నుంచి గ్రామాల్లో విస్తృతంగా మహాశక్తి చైతన్య యాత్ర సాగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మహానాడులో టీడీపీ అధినేతచంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మహాశక్తి చైతన్య యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఈ యాత్ర కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి ప్రారంభించనున్నట్లు చెప్పారు. మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన మహాశక్తి పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ మహాశక్తి చైతన్యయాత్ర చేపట్టినట్లు మహిళా నేతలు తెలపారు. ఇందుకోసం ప్రత్యేక ప్రచార వాహనంకూడా తయారు చేసినట్లుచెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజులపాటు, 1750 మంది మహిళా నేతలు, 7వేల ప్రాంతాల్లో తిరిగి, 50 లక్షల మంది మమిళలను కలుసుకుంటారని వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాల్లో 41 గ్రామ పంచాయితీలలో ఈ యాత్ర సాగేలా ప్రణాళిక చేసినట్లు వివరించారు.

02ATP27_02ATP27.qxd 22-07-2023 PM 10:39 Page 1

ప్రజా సంక్షేమం కోసం జగనన్న సురక్ష

- హిందూపురం వైసిపి సమన్వయకర్త టిఎన్ దీపిక

టిఎన్ దీపికను సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 22 ప్రభాతవార్త : అర్హత వుండి సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులకు లబ్ది చేకూరేందుకే ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని హిందూపురం వైసిపి సమన్వయకర్త టిఎన్ దీపిక పేర్కొన్నారు. శనివారం లేపాక్షి మండలంలోని చోళసముద్రం గ్రామంలో ఎంపిపి వెంకటరత్నమ్మ అధ్యక్షతన సర్పంచు నందిని ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమెకు ఎంపిపి వెంకటరత్నమ్మ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిఎన్ దీపిక, ఎంపిపి వెంకటరత్నమ్మలు మాట్లాడుతూ సిఎం జగనన్న సరికొత్త అధ్యాయాన్ని లిఖించారన్నారు. ప్రజలకు కావాల్సిన దృవీకరణ పత్రాలను ప్రజల వద్దకు పంపిణీ చేయిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. ప్రజలు ఆయా సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా 11 సర్టిఫికెట్లను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్దిదారులకు దృవీకరణప త్రా లను అందచేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, తహశీల్దా ర్ బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు, ఇఆఆర్‌డి శివన్న, జెడ్‌పిటిసి బోనాల శ్రీనివాసరెడ్డి, పార్టీమండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ఎంపిపి లు అంజనరెడ్డి, లీలావతి, మండల అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, సర్పంచులు నాగేంద్ర, లేపాక్షి ఆదినారాయణ, పులమతి అశ్వర్థనారాయణ, కోడిపల్లి మంజునాథ్, మానేపల్లి వేణుగోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గృహసారథులు, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

లబ్దిదారులకు దృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

పెన్నానదిలో అక్రమ ఇసుక తరలింపును ఆపాలి

- అధికారుల కనుసన్నలలోనే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మంత్రి ప్రైవేట్ సైన్యం - సిపిఐ నాయకులు

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జులై 22 ప్రభాతవార్త : అధికారుల కనుసన్నల్లోనే పెన్నానదిలో అక్రమంగా ఇసుకను మంత్రి ప్రైవేట్ సైన్యం తరలిస్తుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ఆరోపించారు. అక్రమ ఇసుక తరలింపును ఆపాలని ఈ రోజు ముదిగల్లు రోడ్డులోని సిపిఐ పార్టీ ఆఫీసులో పట్టణ కార్యదర్శి ఓంకార్, రూరల్ మండల కార్యదర్శి ఆంజినేయులు, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమంతుతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామం పెన్నానదిలో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వేలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను మంత్రి ప్రైవేట్ సైన్యం అక్రమంగా తరలిస్తున్నదని వారు ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక రిచ్‌లను ఆపాలని స్టే ఇచ్చినప్పటికి కళ్యాణదుర్గంలో వైసిపి నాయకులకు ఇసుక దాహం తీరలేదన్నారు. కర్తనపర్తి గ్రామంలోని పెన్నానదిలో లక్షలాది రూపాయలతో రోడ్డు నిర్మించి రైతులను బెదిరించి జెసిబిలు పెట్టి టిప్పర్లు, ట్రాక్టర్లులో వేలాది క్యూబిక్ మీటర్లు ఇసుక తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ ఇసుక దందాను ఆపాలని రైతులు అధికారులకు నివేదించిన పట్టించుకోవడం లేదన్నారు. అక్రమ ఇసుక రీచ్‌లను తక్షణం ఆపాలని లేని పక్షంలో ఇతర రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను కలుపుకుని ఛలో కర్తనపర్తి కార్యక్రమాన్ని నిర్వహించి, రైతులతో కలిసి ఇసుక రీచ్‌లను ఆపుతామని వారు హెచ్చరించారు.

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 22 ప్రభాతవార్త : మండలంలోని పులమతి గ్రామానికి చెందిన ఉప్పుర గంగాధర ప్ప అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచు అశ్వర్థనారాయణ అక్కడికి చేరుకుని మృతుని భార్య ఆదిలక్ష్మమ్మకు వైఎస్ఆర్ బీమా తక్షణ కింద 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. మిగిలిన మొత్తం నామిని ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె ప్రభాకర్, పిఎస్ కరియప్ప, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరికపాటి లక్ష్మమ్మ మృతికి నివాళులు అర్పించిన ఉన్నం

నివాళులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, జులై 22 ప్రభాతవార్త : టిడిపి నేత గరికపాటి లక్ష్మమ్మ (73) అనారోగ్యం కారణంతో స్వర్గస్తులయ్యారు. ఆమె భౌతికాయానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, గ్రామ సర్పంచు అరుణమ్మ సురేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు చిన్నమల్లచౌదరి, మాజీ డీలర్ జయప్ప, గ్రామ క మిటీ అధ్యక్షులు గోపాల్, ఎలవర్తి దోణతిమ్మ, గాజుల నరసింహా, నాపదొడ్లా గోవిందప్ప, నాఎఆవుల గోవిందప్ప, బోయ కంటి నారాయణ, పలేటి దోణమ్మ, నాప గంగన్న, రమేష్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన కేంద్ర బృంద సభ్యులు

బెలుగుప్ప, జులై 22 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో పోలీసుస్టేషన్‌ను కేంద్ర బృంద సభ్యులు బాలచంద్రుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మలిక సదుపాయలు సరిగా ఉన్నాయా లేదా అని సభ్యులను కనుకొని, రికార్డులను పరిశీలించారు. గ్రామంలో ఉండే ప్రజలతో మాట్లాడి పోలీస్‌స్టేషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదుదారులకు సరైన న్యాయం చేయాలని పోలీసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సిఐ బి.శేఖర్, ఎస్ఐ రామకృష్ణయ్య, ఏఎస్ఐలు రామదాసు, దేవదాసు, బాలనరసింహా, మల్లికార్జున, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాలో గుర్తించిన అక్రమాలు సరిచేయించవచ్చు

- బిఎల్ఓల సమావేశంలో తహశీల్దార్

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

బ్రహ్మసముద్రం, జులై 22 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం, తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సూచల మేరకు బ్రహ్మసముద్రం మండల టిడిపి కన్వీనర్‌పాలబండ్ల శ్రీనివాసులు పిలుపు మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2024లో భాగంగా 21 నుంచి ఆగస్టు 21 వరకు నెల రోజులపాటు బూత్ స్థాయి అధికారి బిఎల్ఓలతో ఎన్నికల సంఘం ఇంటింటికీ తనిఖీలు నిర్వహించనుంది. ఆయా పోలింగ్‌కేంద్రాలకు సంబంధిత తెలుగుదేశం పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు-బిఎల్ఎలు, బిఎల్ఓల వెంట వెళ్లి తనిఖీల్లో పాల్గొనాలని, అందుకు గాను డిప్యూటీ తహశీల్దారు, తహశీల్దారు సూచనలు అందించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాలో మీరు గుర్తించిన అక్రమాలు సరిచేయించవచ్చని తహశీల్దారు బాలకిషన్ అన్ని రాజకీయ పార్టీ నేతలకు తెలిపారు. అధికారులు అక్రమాలకు పాల్పడితే వారి మీదచర్యలుతీసుకుంటామని, ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బాలకిషన్, డిప్యూటీ తహశీల్దారు శ్రీనాథ్‌రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్-1 అంకె ఓబులేసు, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్-2 నాగరాజు, టిడిపి బూత్ లెవెల్ ఏజెంట్స్ అనిల్‌కుమార్, కొండాపురం నరసింహులు, మమాడురు ఈరన్న, బుడిమేపల్లి రామమోహన్‌యాదవ్, జనసేన మండల కార్యదర్శి వడ్డే హనుమంతు రాయుడు, బిజేపి మండల కన్వీనర్ కరెగౌడ్, ఐటిడిపి మండల కో ఆర్డినేటర్ ఎం.లోకేస్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు సంపూర్ణ రక్ష

సర్టిఫికెట్లను అందజేస్తున్న తహశీల్దారు తదితరులు

కుందుర్పి, జులై 22 ప్రభాతవార్త : జగనన్న సురక్ష పథకం ప్రజలకు సంపూర్ణ రక్షణ పథకంగా దోహదపడుతుందని స్థానిక తహశీల్దారు విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నిజపల్లి గ్రామంలో జగన్నన సురక్ష కార్యక్రమం చేపట్టారు. తోలుత ఎంపిపి భర్త నాగరాజు చేతులు మీదుగా లబ్దిదారులకు ఉచితంగాపలు ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం గ్రామ సర ంపచు జి.ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి తహశీల్దారు మాట్లాడుతూ.. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామ సచివాలయాల్లో ఉచితంగా 11 రకాల సేవలను ప్రజలకు చేరవేస్తామన్నారు. జెసిఎ కన్వీనర్, రాము మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వాలెంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి గడపకు చేరవేయాలని సంకల్పంతో వాలెంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసిందన్నారు. తద్వారా వాలెంటీర్లచే ఉచితంగా జనన మరణ కుల ఆదాయ రేషన్‌కార్డులు, ఫ్యామిలీ మెంబర్, సిసిఆర్ కార్డ్స్ ఇలా 11 రకాల సేవలను ధ్రువీకరణ పత్రాలను చేరవేస్తారన్నారు. యంపిటిసి, నరసింహారెడ్డి, ఎం.గల్లు భారత్ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

సమావేశంలో మాట్లాడుతున్న జేఏసి కన్వీనర్

శెట్టూరు, జులై 22 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని ఎంపిడిఓ మైథిలి, సర్పంచు ధనలక్ష్మి తెలిపారు. శనివారం మండల పరిధిలో చిన్నంపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. అర్హత ఉన్నా కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి ఈ సురక్ష క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. వారు తెలపారు. ఈ క్యాంపులో అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ది అందని వారుంటే వారిని వాలెంటీర్లు గుర్తించి కావాల్సిన సమస్యలుపరిష్కారానికి కావాల్సిన పత్రాలు సేకరిస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రఘురామారావు, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ తిమ్మరాజు, సోమనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు సోమశేఖర్, పంచాయితీ కార్యదర్శి మంజుల, నరేష్‌బాబు, విఆర్ఓ మూర్తి, ఏఎన్ఎం చిట్టెమ్మ, శిరీష, శ్రీలత, గ్రామ వాలెటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పి.ఎం.యశస్వి ఉపకారవేతనం కొరకు దరఖాస్తు చేసుకోండి

మాట్లాడుతున్న దృశ్యం

ధర్మవరం,జూలై 22,ప్రభాతవార్త: కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి యంగ్ అచీవర్స్ స్కాలర్షిప్ అవార్డు స్కీం ఎస్ ఎస్ వి ఉపకార వేతనాలు పొందేందుకు అర్హత కలిగిన విద్యార్థులు అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ధర్మవరం బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజకుళ్లాయప్ప ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9.10,ఇంటర్మీడియట్, ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న బీసీ,ఈబీసీ సంచాల జాతుల కులాలకు చెందిన విద్యార్థుల నుంచి పీఎం యశ్వి ఉపకార వేతనాలు పొందేందుకు దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు రాజా కుళ్లాయప్ప తెలిపారు.అర్హత కలిగిన వారు వచ్చే నెల 10వ తేది లోపు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.తల్లివండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించరాదన్నారు.నేషనల్ టెస్టింగ్ ఏజేన్సీ వారు సెప్టెంబర్ 29న ప్రవేశ పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు.

ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష

మొదటి పేజి తరువాయి... కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో పండుగలా సాగుతుందని,ప్రజల నుండి మంచి విశేష స్పందన లభిస్తోందని సర్టిఫికెట్ల ఉచితంగా అందుతుండడంతో పేదలు సంతోషం వేక్తం చేస్తున్నారని తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం అమలులో రాష్ట్రంలోనే సత్య సాయి జిల్లా 5వ స్థానాన్ని దక్కించు కోవడం విశేషమని,జిల్లాలో 32 మవడలాలు,6 మున్సిపాలిటిలు ఉన్నాయని, జగనన్న సురక్షలో భాగంగా 38 కమిటీలు పనిచేస్తున్నాయని,కార్యక్రమం ప్రారంభమై 20 రోజులు పూర్తయిందని,ఇప్పటి వరకు 4,05,300 కుటుంబాలను సర్వీసు చేయగా 3.51 లక్షల మందికి సేవా సర్టిఫికెట్లు అందజేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ విజయ్ కుమార్,తహశీల్దార్ రంగనాయకులు,ఎంపిటిఓ రఘునాథ్ గుప్తా,పిఓపిఆర్‌డి సుధాకర్,మాజి ఎపి ఎన్జీఓ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,జడ్పిటిపి పాలే జయరాం నాయక్,సర్పంచ్‌లు ప్రమీల ముసలిరెడ్డి,సరోజ నాగేనాయక్,రమ రంగేనాయక్,సచివాలయ మండల కన్వీనర్ సమర సింహారెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థ ఆదర్శం

మాట్లాడుతున్న దీపికావేణు

హిందూపురం టౌన్, జూలై 22 ప్రభాతవార్త : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని హిందూపురం వైసిపి సమన్వయకర్త దీపికావేణు అన్నారు. శనివారం హిందూపురం రూరల్ కొటిపిలో జరిగిన జగనన్న సురక్ష కార్య క్రమంలో ఆమె పాల్గొని లబ్దిదారులకు దృవపత్రాలను అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు దృవపత్రాల కోసం దరఖాస్తులు చేసుకుంటే వాలంటీర్ల ద్వారా వాటిని నేరుగా ప్రజల ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజా సమ్యలు తెలుసుకుని అధికారంలోకి వచ్చాక నవరత్నాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూర్చారన్నారు. అంతేకాకుండా సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజా సేవలు మరింత సులభతరమయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిందితుడు అరెస్ట్

అరెస్ట్ చూపుతున్న పోలీసులు

హిందూపురం టౌన్, జూలై 22 ప్రభాతవార్త : హిందూపురం అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్ పరిధిలోని కొటిపి బసవేశ్వరకాలనీలో చిన్నారి చంద్రికకు వాతలు పెట్టిన ఘటనలో నిందితుడు మణికంఠను శనివారం అప్‌గ్రేడ్ పోలీసులు అరెస్ట్ చేశారు. చిన్నారి తల్లి అమృత ప్రియుడు మణికంఠతో కొన్నేళ్లుగా సహజీవనం చేస్తోంది. ఈ క్రమంలో చిన్నారి నిద్రలో వరుపుపై మూత్రవిసర్జన చేసిందన్న సాకుతో కోపోద్రిక్తుడైన మణికంఠ చలాకితో చిన్నారి శరీరంపై వాతలు పెట్టాడు. మరుసటిరోజు పాఠశాలలో వెలుగు చూసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ క్రమంలోనే జిల్లా ఎస్పి, బాలల హక్కుల కమీషన్ సభ్యులు చిన్నారి ఘటనను సీరియస్‌గా తీసుకుని నిందితున్ని అరెస్ట్ చేయాలని ఆదేశించడంతో పోలీసులు మణికంఠను అతని ఇంటి వద్ద అరెస్ట్ చేశారు.

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

హిందూపురం టౌన్, జూలై 22 ప్రభాతవార్త : పట్టణంలోని పాండురంగనగర్‌లో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి వార్షికోత్సవ ప్రాకారోత్సవం సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అయ్యప్ప మందిరం ట్రస్ట్ కార్యదర్శి మేడం వరప్రసాద్, కట్టా రమేష్, గురుస్వాములు రాఘవేంద్రశర్మ, వెంకటేష్, వెంకటేష్, శ్రీరాములు, భక్తులు పాల్గొన్నారు.

చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

మృతి చెందిన నారాయణస్వామి

నారాయణస్వామి (ఫైల్‌ఫోటో)

చిలమత్తూరు, జూలై 22 ప్రభాతవార్త : మండలంలోని కొడికొండ గ్రామ పంచాయతీ బలిజపల్లి గ్రామానికి చెందిన నారాయణస్వామి (50) అనే వ్యక్తి కొడికొండ గ్రామ సమీపంలోని చెరువులోనికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. చెరువులో మునిగిపోయిన తెప్ప (బోటు)ను బయటకు తీయడానికి నీటిలోకి దిగాడు. అయితే అతను తిరిగి బయటకురాకపోవడంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో నారాయణస్వామిని బయటకు తీయగా అప్పటికే మృతి చెంది వున్నాడు. మృతుని కుమారుడు బాలాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్

గుడ్లు నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

వుట్టవర్తిరూరల్, జులై 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని జగ రాజుపల్లిలో ఉన్న కెజిబివి పాఠశాలను శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎన్.చేతన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం 09:30 గంటలకు పాఠశాల కు చేరుకున్న ఆయన పాఠశాల స్టోర్ రూమ్, అందులోని నరుకులు, కూరగాయలు, గుడ్ల తదితర వాటిని పరిశీలించారు. వంటగది యొక్క పరిశుభ్రత, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా? లేదా? తదితర విషయాలను ఆరా తీశారు. అలాగే 10వ తరగతి విద్యార్థులను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ పాఠశాలలో పని చేస్తున్న 8 మంది ఉపాధ్యాయులు, నలుగురు పిఇటిలు, 12 మంది బోధనేత సిబ్బంది పనిచేస్తున్న విషయం తెలుసుకొని, వారి యొక్క రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించినట్లు ప్రిన్సిపాల్ జె.నాగసుప్రజ తెలియజేశారు.

విద్యార్థులతో ముచ్చటిస్తున్న సంయుక్త కలెక్టర్

మోరుబాగెలు గ్రామలో జగనన్న సురక్ష కార్యక్రమం

లబ్దిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న సర్పంచు, అధికారులు

గుడిబండ, జులై 22 ప్రభాతవార్త : మండల పరిధిలోని మోరుబాగిల్ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 11 రకాల ఉచిత సేవలను అర్హులైన లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగాఎంపిడిఓ రామారావు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న 11 రకాల ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా ఇటీవల మృతి చెందిన హనుమంతరాయప్పకు సంబంధించిన వైకాపా భీమా తక్షణ సాయంగా పదివేలరూపాయలు భార్య చంద్రమ్మకు సర్పంచు తిప్పేస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామారావు, సర్పంచు తిప్పేస్వామి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణప్ప, డిప్యూటీ తహశీల్దారు రామ్‌భూపాల్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రమేష్, వాలెటీర్లు, ఎంజేరప్ప, ఓంకార్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరిడికెరలో గ్రామీణ ప్రజలను ఆకట్టుకున్న వైద్య శిభిరం

- ఉచితంగా వైద్య పరీక్షలు-మందుల పంపిణీ

బ్రహ్మసముద్రం, జులై 22 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎరడికెర గ్రామంలో మైసూరు సర్వధర్మ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మమతమ్మ అమ్మవారి పర్యవేక్షణలో నిర్వహించిన మెగా వైద్య శిభిరం గ్రామీణులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామ సర్పంచు ఎల్లప్ప అంజినమ్మల సహకారంతో గ్రామంలో ఆర్డిటి పాఠశాల ఆచరణలో నిర్వహించిన వైద్య శిభిరంలో బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుందుర్పి డాక్టర్ సోమేష్, హెల్త్ అసిస్టెంట్ మురళీ, నారాయణ, ఏఎన్ఎం కవిత, ఆశావర్కర్లు పాల్గొని ఉదయం నుంచి క్యూ కట్టిన 160 మంది రగులకు మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించిరగులకు అవసరమైన చికిత్సలు, వైద్య సలహాలు అందజేయడమే కాకుండా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిభిరం కోసం శ్రీ అన్వరానందబాబా శిష్య బృందం ఉదయాన్నే గ్రామం చేరుకుని బాబా చిత్రపటానకి పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం వచ్చిన రోగులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. మైసూర్ సర్వ ధర్మ ఆశ్రమ పీఠాధిపతి మమతమ్మ అమ్మవారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం మారుమూల గ్రామాలను ఎంఉచుకుని ఉచిత వైద్య శిభిరాలను గత రెండేళ్లగా నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ట్రస్టు సభ్యులు లింగప్రసాద్, కెసి ఆంజినేయులు, మహేశ్వరరెడ్డి, సర్దానప్ప, అక్కులప్ప, తిమ్మరాజు, దీపవాణి, లత, లక్ష్మి, సుజాత, గంగమ్మ, యూత్ సేవా బృందం తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగాఎన్నికైన కె.కుమారస్వామి

బొమ్మనహాళ్, జులై 22 ప్రభాతవార్త : బొమ్మనహాళ్ మండలం ఐటిడిపిమండల కమిటీని ఎన్నిక చేసినట్లు తెలుగుదేశం అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలపారు. అధ్యక్షులుగా మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన కుమారస్వామి అధ్యక్షులుగా నియమించారు. ఉపాధ్యక్షులుగా బొమ్మనహాళ్, బొల్లనగుడ్డం గ్రామాలకు చెందిన శరతాబాబు, విజయ్‌కుమార్లు, ప్రధాన కార్యదర్శిగా కావలి రవి, కార్యనిర్వహక కార్యదర్శిలు కె.శ్రావణ్ కుమార్, జి.హనుమంతరాయుడు, ఎంనబి, కార్యదర్శిలు ఏఎం.వన్నూరుస్వామి, కావలి అమరేష్ సోమశేఖర్, బోయ శంకర్, ఆర్ శ్రీనివాస్, ఉప్పర రమేష్ వీరిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. విలేకరులతో వీరుమాట్లాడుతూ.. తెలుగుదేశం మమ్మల్నిగుర్తించి, బాధ్యతలు అప్పగించినందుకు శాయాశక్తులా పార్టీకి పని చేస్తామని తెలిపారు.

ఆక్రమణలో

రిజిస్టర్ ప్రొఫెసర్ లక్ష్మయ్యకు అభినందనల వెల్లువ

అభినందనలు తెలుపుతున్న దృశ్యం

ఎస్కేయూ,జూలై 22,ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ లక్ష్మయ్యకు యేనివర్సిటీ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.ఎస్కేయూ రిజిస్టర్‌గా సంవత్సరం పరవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మయ్యను ఘనంగా సన్మాణించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులే యూనివర్శిటీకీ మూల స్తంభాలని,ఉద్యోగుల సంక్షేమం కోసం యూనివర్సిటీ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వీసీకి అభినందనలు

వీసీకి అభినందనలు తెలుపుతున్న దృశ్యం

ఎస్కేయూ,జూలై 22,ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఎస్కేయూ నాన్ టీచింగ్ ఉద్యోగులు వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డికి రిజిస్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో స్నాత ్కోత్సవం విజయవంతం చేశామన్నారు.స్నాతకోత్సవ విజయానికి సహకరించిన టీచింగ్,నాన్ టీచింగ్ ఉద్యోగులకు వైస్ ఛాన్స్‌లర్ కృతజ్ఞతలు తెలిపారు.

జనసేన జయభేరికి అడుగడుగునా నీరాజనం

- జనసేనలకి చేరిన 30 కుటుంబాలు
- జనసేనను ఆదరించండి.. అనంతరం అభివృద్ధి చేస్తాం

పార్టీలోకి కండువా వేసి ఆహ్వానిస్తున్న టిసి.వరుణ్

అనంతపురం అర్బన్, జులై 22 ప్రభాతవార్త

అనంత ప్రజలతో మమేకమవుతూ.. వారి సమస్యలను తెలుసుకుటూ, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జనసేన అధికారంలోకి వస్తే చెయ్యబోయే మేలును వివరిస్తూ జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనసేన జయభేరి కార్యక్రమానికి అడుగడుగునా నీరాజనం లభిస్తోంది. శనివారం సాయంత్రం స్థానిక రెండవ డివిజన్ బిందెల కాలనీలో పర్యటించిన టిసి వరుణ్‌కు అపూర్వ స్వాగతం లభించింది. కాలనీలోని పలువురు మహిళలు వరుణ్‌ను అన్న అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ.. తమ ఇంటిలోకి రావాలని ఆహ్వానిస్తూ, మా మద్దతు మీకే అంటూ అండగా నిలిచారు. మరికొందరు కాలనీ వాసులు వరున్ రాకకు తెలుసుకుని పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ బిందెల కాలనీ ప్రజలనుఎంతో ఆప్యాయంగా పలకరించారు. జనసేన పార్టీలో ఆదరించండి పవన్‌కళ్యాణ్‌ను ఆశీర్వదించండి, మీకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పలువురు కాలనీ ప్రజలు స్తానిక సమస్యలను దృష్టికి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. జనసేన జయభేరి కార్యక్రమంలో భాగంగా 30 కుటుంబాలు వరున్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరాయి. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జయహో జనసేన నినాదాలతో బిందెల కాలనీ మార్మోగింది. పార్టీలోకి జాయిన్ అయిన వారు కాశీ, మహేస్, మోక్ష,సురేంద్ర, శ్యామ్యూల్, ప్రసాద్, సునీల్ తదతరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం (108/19) రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులుగా కొమ్మా శివశంకర్ ప్రసాద్, రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులుగా బోయపాటి రవికుమార్‌నాయుడు, రాష్ట్ర సంఘసహాయ కార్యదర్శిగా దాసరి గోవింద్, రాష్ట్ర సంఘ ప్రాంతీయ కార్యదర్శిగా శీనానాయక్, రాష్ట్ర సంఘ ప్రచార కార్యదర్శిగా షేక్, ఖాన్ మొహిద్దీన్ నియమించినందుకు జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇచ్చి కీలకమైన పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర సంఘం అధ్యక్షులు పివి.సుబ్బారెడ్డికి, కోన దేవదాస్‌కి, శివారెడ్డికి, ప్రసాద్‌కి, ఇతర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా సంఘం అధ్యక్షులు ఎన్నికకు, రాష్ట్ర సంఘంలో కీలక పదవులు రావడానికి పూర్తి సహాయ సహకారలు అందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ల ఫోరమ్ అధ్యక్షురాలైన ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డికి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డికి సంగం తరపున కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా అధ్యక్షులు వై.ప్రతాప్‌రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సంఘానికి ఎఇన్నకైన సభ్యులకు చైర్మన్ ఎల్ఎం. ఉమాదేవి, ఎల్.ఎం.మోహన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.రామాంజినేయులు, సంఘం నాయకులు పోలుగల్లు కమ్మన్న, హెచ్.నివాసులు, పున్నం విజయభాస్కర్, వీరనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఏసిఏ సౌత్ జోన్ అండర్-19 బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 22,ప్రభాతవార్త

సెంచరీ సాధించిన బి.నేహా

వెంకటగిరిలో ఏసిఏ సౌత్ జోన్ అండర్-19 బాలికల ఇంటర్ డిస్ట్రిరక్ట్ టోర్నమెంట్ జరుగుతుంది.శనివారం అనంతపురం వర్సస్ కంబైడ్ లెవన్(నెల్లూరు మరియు కడప) జట్లు మద్య మ్యాచ్ జరిగింది.టాప్ గెలచి అనంతపురం బ్యాటింగ్ ఎంచుకుంది. అనంతపుర ం 50 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 269 పరుగులు చేశారు.బి.నేహా 175 బంతుల్లో 157 పరుగులు.బి.అమూల్య 33,ఎన్.అర్షియా 17 పరుగులు చేశారు.కంబైడ్ లెవన్ జట్టు 28.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేశారు.కె.జెన్సిక 63 పరుగులు,ప్రహంస 32 నాటౌట్,ఎన్.సాయి లక్ష్మి 25 పరుగులు నాటౌట్,వర్షం వల్ల మ్యాచ్‌కు అంతరాయం కలిగింది.విజెడి పద్ధతి ప్రకారం రీషెడ్యూల్ చేయబడింది 29 ఓవర్లలో 166.కావున కంబైడ్ లెవన్ 7 వికెట్ల తేడాతో గెలచింది.సెంచరీ సాధించిన బి,నేహాకు అభినందనలు తెలిపారు.

మణిపూర్‌లో జరిగిన మారణకాండకు ప్రధాని నరేంద్రమోదీ క్షమాపణ చెప్పాలి

- సీఎం విఎం.సింగ్ రాజీనామా చేయాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో

నిరసన తెలియజేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, తదితరులు

మణిపూర్‌లో జరిగిన మానవకాండకు దేశప్రదాని నరేంద్ర మోడీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నగరంలోని టవర్ క్లాక్ వద్దనున్న గాంధీ విగ్రహం ఎదుట సిపిఐ, ఎపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహిళా సమాఖ్య జిల్లాకార్యదర్శి పద్మావతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ నగర కార్యదర్శి శ్రీరాములు, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. మణిపూర్‌లో ఉన్నటువంటి మైతిలి కుగ్లీల జాతుల మధ్య సమస్య పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. మణిపూర్ హై కోర్టు ఎస్టీ జాబితాలో మైతిలీలను చేర్చడం ద్వారా ఒక రకమైన ఆర్డర్ ఇవ్వడంతో మొత్తం మైనార్టీ గిరిజన క్రైస్తవులందరూ ర్యాలీలు చేస్తున్నారన్నారు. సంఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశ్శారు. అనంతరం నరేంద్ర మోదీ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు జానకి, కార్యదర్శి కుష్ధి, గౌరవాధ్యక్షు రాలు సమ్మక్క, సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు రమణ, అల్లిపీర, కార్యవర్గ సభ్యులు మునాఫ్, సుందర్‌రాజు, జిల్లా సమితి సభ్యులు జయలక్ష్మి, నగర కార్యవర్గ సభ్యుడు చాంద్‌బాషా, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాకేష్‌గౌడ్, పాల్గొన్నారు.

కెసి.నారాయణ వర్ధంతికి హాజరైన మాజీ మంత్రి

అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో

నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, తదితరులు

అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో శుక్రవారం జరిగిన కి.శే. కెసి.నారాయణ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రేయోభి లాషులు, వారి కుటుంబ సభ్యులలు కెసి.నారా యణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన మంచిని గుర్తు చేసుకున్నారు.

మణిపూర్ అల్లర్లను తక్షణమే అదుపు చేయాలి

- తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్

అనంతపురం అర్బన్, జులై 22 ప్రభాతవార్త

ఈటె స్వామిదాస్

మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, అనంతరం వారిపై సామూహిక అత్యాచారానికి పాలన ఘటన దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని తెలుగుదేశం క్రిష్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ధ్వజమెత్తారు. తాజాగా, ఈ ఘటనను సర్వోన్నత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఏదో ఒక మూలన ఈ బిజెపి ప్రభుత్వం వలన ఎంత అన్యాయం జరిగినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మణిపూర్‌లో ప్రేక్షక పాత్ర వహించినా, పేదల పక్షాన అత్యున్నత న్యాయస్థానం నిల్చున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా మణిపూర్‌లో ఇంత విధ్వంసకర హింస జరుగుతున్నా స్థానిక ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ పెదవి విప్పకపోవడం సిగ్గుచేటని ఈటె స్వామిదాస్ దుయ్యబట్టారు. ఈ హింసకు బాధ్యులను చేస్తూ తక్షణమే మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఈటె స్వామిదాస్ డిమాండ్ చేశారు. గిరిజన మహిళలకు జరిగిన విష యంలో తనను తీవ్రంగా కలిచివేసిందని, ఇటువంటిచర్యలు సభ్య సమాజంలో ఆమోదయోగ్యం కాదని ఆయన ఖండించారు. ఇప్పటికైనా మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే, తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ అమానవీయ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఈటె స్వామిదాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.

ఎబివిపిని నిషేదించాలి

- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ యనమల

అనంతపురం న్యూటౌన్, జులై 22 ప్రభాతవార్త

మాట్లాడుతున్న నరేష్ యనమల

రాజస్థాన్ రాష్ట్రంలోని జోద్పూర్‌లో ఉన్నటు వంటి జై నారాయణవ్యాస్ (జెఎన్‌వి) యూనివర్సిటీ లో 17 సంవత్సరాల దళిత మైనర్ బాలికపై ఎబివిపి విద్యార్థి సంఘం నాయకులు అత్యా చారానికి పాల్పడ్డారని, ఇలాంటి రేపిస్టులని, సంఘ విద్రోహ శక్తులని తయారు చేస్తున్న ఎబివిపి సంఘాన్ని నిషేదించాలని ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఎబివిపి సంఘం ప్రతులని దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబిలేసు, పవన్, రాము, నీతిన్, సంధ్య, నీరజ, ఆప్రీన్ పాల్గొన్నారు.

లండన్ టీడీపీ ఎన్నారైల సమావేశంలో

మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ప్రభాకర్ చౌదరని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 22 ప్రభాతవార్త

లండన్ పర్యటనలో ఉన్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి లండన్ టిడిపి ఎన్నారైలు ఘనంగాసన్మానించారు. లండన్‌లోని సుటాన్‌లో టిడిపి ఎన్నారైల సమావేశంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పాల్గొన్నారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశాలలో టిడిపి ఎ న్నారైల కృషిని ప్రశంసించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎన్నారైలు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి జయకుమార్, జయలగడుగు నవీన్ సామ్రాట్, పరుచూరి శ్రీకిరణ్, అమ్మినేని భాస్కర్, వాసు, కొత్తపల్లి సుధీర్, మగులూరి అనిల్, గుజ్జల ధను, దివి నాగేశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషించాయి

-తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి

గ్రంథాలయానికి పుస్తకాలు అందచేస్తున్న మానవత స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 22 ప్రభాతవార్త

స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషించాయని మానవతా కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంఎల్ ఉమామోహన్‌రెడ్డి సమక్షంలో స్వాతంత్ర ్య సమరయోధుల మొదటి తరం కమ్యూనిస్టు విప్లవ యోధుడు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి జీవితానికి సంబంధించిన పుస్తకాలతో పాటు తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి రచించిన 13వ పుస్తకం "టైం పాస్ 2" వంద కాపీలను గ్రంథాలయానికి వితరణగా అందచేశారు. అనంతరం తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా నేటి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం విశ్రాంత డిప్యూటి కలెక్టర్ గోవిందరాజులు ప్రసంగిస్తూ తన జీవితానికి మార్గదర్శకులైన కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి జీవితం నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తరిమెల నాగిరెడ్డి జీవితాన్ని అనేక రకాలుగా విశ్లేషించిన వ్యాసాలు, రచనలు మొత్తం అన్ని కలిపి 11 రకాల గ్రంథాలను ముఖ్యంగా తాకట్టులో భారతదేశం వంటి పుస్తకాలను వితరణగా జిల్లా గ్రంథాలయ సంస్థకు అందచేయడం మరోమారు తరిమెల నాగిరెడ్డిని స్మరించుకోవడం ఆనందమైన విషయమన్నారు. మానవతా కన్వీనర్ సలీంమాలిక్ మాట్లాడుతూ గ్రంథాలయాలు ససెల్ డి అడిక్షన్ సెంటర్లుగా పౌరులకు ఉపయోగపడాలని పౌరులు కనీసం వారంలో రెండు గంటలైనా గ్రంథాలయంలో గడపాలని, ప్రాథమిక విద్యార్థి దశలోనే పౌర గ్రంథాలయాలపై అవగాహన కల్పించే విధంగా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వైసిపి జిల్లా నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి, గ్రంథాలయ ఉప అధికారిని వి.సుబ్బరత్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ కె.శివప్రసాద్, ఇంతియాజ్‌అహ్మద్, బాషతో పాటు సిబ్బంది, పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు బాధ్యత వహించాలి

ర్యాలీలో మాట్లడుతున్న సిపిఐ నాయకులు

బుక్కరాయసముద్రం జూలై 22 ప్రభాతవార్త

మణిపూర్ ఘటనలో మహిళల పై అనుచితంగా ప్రవర్తించిన మహిళలను నగ్నంగా ఊరేగించిన మానవ ఉన్మాదులను ఉరితీయాలి,ఈ ఘటనకు కేంద్ర, రాష్ట్ర, బిజెపి ప్రభుత్వలు బాధ్యత వహించాలని సిపిఐ డిమాండుచేస్తు శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి మర్రిస్వామి ఆద్వర్యంలో సిపిఐ,ప్రజా సంఘల ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగ సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి పి. నారాయణస్వామి,శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు. బుక్కరాసముద్రం ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నుండి మండల తహశీల్దార్ కార్యలయంవరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లడుతు మణిపూర్ ఘటనకు ప్రదానమంత్రి నరేంద్రమోది,ముఖ్యమంత్రి బిరేన్‌సింగ్ బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి వారి పదవులకు రాజీనామ చేయాలన్నారు. ఈ ఘటనతో భారతదేశం ఉలిక్కిపడేలా చేసింది మే 4న మహిళలపై దాస్టికం జరిగితే విడియో బయటకువచ్చాక నిందుతులను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ప్రదాన రాజకీయ పార్టీలు మాట్లాడక పోవడం సిగ్గుచేటన్నారు.మోదీ ప్రభుత్వం మహళల పట్ల, దళితులపట్ల, అనగారివర్గాల ప్రజలకు రక్షణ లేకుండ పోతాఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనందుకుమార్,మహిళా సమైఖ్య మండల కార్యదర్శి నాగమణి,లక్ష్మిదేవి,వ్యవసాయ మండల కార్యదర్శి తిరుపతయ్య, కార్యవర్గ సభ్యులు వెంకట్,మునీర్,శ్రీనివాసులు,ప్రెమీల తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో విద్యకు అధిక ప్రాధాన్యత

బుక్కరాయసముద్రం జూలై 22 ప్రభాతవార్త

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సునీత

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అదిక ప్రాదాన్యత కల్పిస్తూ నాడునేడు పథకం కింద పాఠశాలల రూపురేఖలను మార్చారు, విద్యార్థులకు అవసరమైన విద్యా కిట్లను స్కూల్ ప్రారంభంరోజే పంపిణీచేశారు విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ సునీత,జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ పిలుపునిచ్చారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం,ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలను తనిఖీ చేశారు.ఈ తనిఖిలో భాగంగా విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు..అనంతరం వసతి గృహంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

ఏ ఒక్కరూ పథకం అందలేదని చెప్పకూడదు

రాప్తాడు, జులై 22 ప్రభాతవార్త

సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని బొమ్మేపర్తి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి రాప్తాడు ఎంపిపిచిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశ్యంతోనే మన ముఖ్యమంత్రి జగనన్న సురక్ష తీసుకొచ్చినట్లు ఆయన స ్పష్టం చేశారు. రేషన్‌కార్డులు, పెన్షన్ కోసమే గతంలో ఉద్యమాలు జరిగేవని, అలాంటిది ఇప్పుడు మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి వివక్ష లేకుండా పౌర సేవలు అందించగలుగుతున్నామని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, ఎంపిడిఓ సాల్మన్‌రాజ్, తహశీల్దారు లక్ష్మి నరసింహులు, స్థానిక సర్పంచు, వైస్ సర్పంచులు వైఎస్ఆర్‌సిపి నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపకారవేతనాలను దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జులై 22 ప్రభాతవార్త

జిల్లాలో అర్హత కలిగిన 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు తరగతి చదువు తున్న బిసి, ఈబిసి, సంచార జాతుల కులములకు చెందిన విద్యార్థులు పిఎం.యశస్వి ఉపకారవేతనము పొందుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం జులై 11 నుంచి ఆగస్టు 10వ తేది లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తీసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో చూపబడిన పాఠశాలలు, కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులతో దరఖాస్తు చేయించాలని కోరారు.

నియంతలా వ్యవహరిస్తున్న కార్యదర్శి లక్ష్మినారాయణపై చర్యలు తీసుకోవాలి

- జగనన్న సురక్షలో అధికారులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్, ఎంపిటిసి,వార్డు సభ్యులు

పంచాయితీ కార్యదర్శిపై అధికారులకు ఫిర్యాదు చేస్తున్న ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్,జూలై22ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ కార్యదర్శి లక్ష్మినారా యణ ఒక నియంతలా వ్యవహరించడం జరుగుతుందని కావున అతనిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ తేజశ్వణీ,ఎంపిటిసి కె.గాయిత్రీదేవి,యూత్ కన్వీనర్ కె.డాక్టర్ శ్రీనివాసులు,వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు రామలక్ష్మి, అన్ను, నాయకులు రామస్వామి,వెంకీ,డాక్టర్ భాష,సలీమ్,రమేష్,రెడ్డప్ప, వలి జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులకు అర్జీ అందజేసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్యశ్యంతో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులను, సచివాలయ కన్వీనర్లును,గృహసారధులను,వలంటర్లీను, సచివా లయ ఉద్యోగులను, కార్యకర్తలను కలుపుకుని ప్రజలకు మేలు చేయాలనే ఉద్యశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి సచివాలయం ఏర్పాటు చేయడం జరిగిందని కానీ కక్కలపల్లి కాలనీ పంచా యితీలో ఉన్న పంచాయితీ కార్యదర్శి లక్ష్మినారాయణ మాత్రం పంచాయితీలోని ఏ సచివాలయ పరిధీలో అయిన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగిన సర్పంచ్‌గాని, ఆ పరిధీలోని ఎంపిటిసికిగాని, సచివాలయ కన్వీనర్లుగాని, గృహ సారధులకుగాని, వార్డు సభ్యులకుగాని, నాయకులకుగాని, సమాచారం ఇవ్వకుండా ఒక నియంతలా వ్యవహరిస్తు ప్రజాప్రతినిధులను అగౌరవపరచడం జరుగుతుందని, ప్రజాప్రతినిధులకు విలువ ఇవ్వని అంతే కాకుండా ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళ సర్పంచ్‌కు పంచాయితీలో ఏమి జరుగుతున్నది తెలియజేయాని పంచాయితీ కార్యదర్శి లక్ష్మినారాయణ మాకు వద్దని ఆయన పైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

ప్రజల సమస్యలు పరిష్కారినికే జగనన్న సురక్ష

జగనన్న సురక్షలో వివిధ రకాల పత్రాలను అర్హులకు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,జూలై22ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద ప్రజల సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష పథకంను సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకరావడం జరిగిందని ప్రజా ప్రతినిధులు, అధికారులు తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సచివాలయం3లో సర్పంచ్ తేజశ్వణీ, ఎంపిటిసి కె.గాయిత్రి శ్రీనివాసులు, అధ్యక్షతన అధికారులు మల్లికార్జున, శ్రీధరమూర్తి నిర్వహించి ప్రభుత్వం అందించే వివిధ రకాల పత్రాల మంజూరుకు ధరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు అయిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫ

04ATP13_04ATP13.qxd 22-07-2023 PM 10:12 Page 1

అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందించడమే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

జగనన్న సురక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశానికి హజరైన మహిళలు

అనంతపురం రూరల్,జూలై22ప్రభాతవార్త: రాష్ట్రంలోని అర్హులైన పేద ప్రజలందరికి ప్రభుత్వ ఫలాలు అందించడమే సిఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం రుద్రంపేట పంచాయితీలోని సచివాలయం2లో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ అధ్యక్షతన అధికారులు వై.పుల్లయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హజరై ప్రభుత్వం అందించే వివిధ రకాల పత్రాల మంజూరుకు ధరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు అయిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు,ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటికీ వచ్చి మీ సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు. సచివాలయం2లో వివిధ రకాల పత్రాలకు 1133 మంది ధరఖాస్తు చేసుకోగా వీరి అందరికి మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజలందరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చంద్రకుమార్,జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి,ఎంపిటీసీలు నారాయణమ్మ,మహబూబ్‌బీ,నాయకులు చంద్రశేఖంరెడ్డి,తిరుపతినాయుడు,పురుషోత్తం,విజయ్,సాధిక్,లక్ష్మి నారాయణ,వెంకటేష్ నాయక్, నాగరాజు నాయక్, రామమూర్తి,అక్కులప్ప,చెన్న కేశవ,రాజునాయక్,వడ్డే రమణ,వడ్డే రామాంజినేయులు,ముత్యాలు, వార్డు సభ్యులు సిరోమణీ,సరస్వతి, సుభద్రమ్మ, నాగరాజు, అంజి,హజమ్,సుధాకర్,పరదాము,గోవింద్,సచివాలయ సిబ్బంది శ్రావణ్,నారాయణరెడ్డి,అనిత, నల్లపరెడ్డి, కార్తీక్,గౌతమ్‌రెడ్డి,శ్రీకళ,మధన్‌మోహన్‌రెడ్డి,రవితేజ,రాజేశ్వరి,మాధవి,యర్రమ్మ,జయశ్రీ,సింధూరరెడ్డి,శ్యామల,శిరీష.శిరీష.వలంటర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అండగా ఉంటానని మాటిచ్చి నేరవేర్చుకున్న సీయం జగన్..!

- చాబాల గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితురాలి వైద్య చికిత్సకు రూ.13 లక్షలు మంజూరు
- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి చొరవతో బాధితురాలికి అమెరికల్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో చికిత్స

హైదరాబాద్‌లోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో చికిత్స పొందుతున్న బోయ లక్ష్మిదేవి తల్లి నెల్లూరమ్మ సాయం మంజూరు ఉత్తర్వులు చూపుతున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త అండగా ఉంటానని నాడు క్యాన్సర్ బాధితురాలికి మాటిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆమె చికిత్సకయ్యే ఖర్చు 13 లక్షల రూపాయలను మంజూరు చేసి ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రత్యేక చొరవ కారణంగా ప్రభుత్వం నుండి ఈ సాయం మంజూరు కాగా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన నెల్లూరమ్మ, వీరన్న దంపతుల కుమార్తెకు అందజేశారు.వివరాల్లోకి వెళితే... బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన బాధితురాలు బోయ లక్ష్మిదేవికి వైద్యం కోసం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తో పాటు ఆయన తనయుడు వైసీపీ యువనేత వై.భీమరెడ్డి చాలా కాలంగా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 8వ తేదీన కళ్యాణదుర్గంకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వద్దకు బాధిత కుటుంబాన్ని తీసుకెళ్లిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వారి పరిస్థితిని సీయంకు వివరించారు. దీంతో స్పందించిన సీయం తక్షణ సాయం కింద లక్ష రూపాయలు అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అంతే కాకుండా పింఛను మంజూరు చేసి ఉచితంగా ఇంటి నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చి లక్ష్మిదేవికు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే ఈనెల 11న కలెక్టర్ గౌతమి ఒక లక్ష రూపాయలు చెక్కును బాధితురాలి తల్లి నెల్లూరమ్మకు అందజేశారు. దీంతో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి బాధితురాలు బోయ లక్ష్మిదేవిను హైదరాబాద్‌లోని అమెరికల్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో చేర్పించారు. అక్కడ ఆమెకు మెరుగైన వైద్యం అందించడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేయించగా అక్కడి వైద్యులు 15 లక్షల రూపాయలు అవుతుందని నివేదించారు. దీంతో వైద్యం కోసం డబ్బును మంజూరు చేయాలని ఎమ్మెల్సీ స్వయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు నివేదించారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి సీఎంఓ. ద్వారా 13 లక్షల రూపాయలు సాయం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

కనిపించే దేవుళ్ళు సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి: మాకు కనిపించే దేవుళ్ళు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిలని బ్లడ్ క్యాన్సర్ బాధితురాలు బోయ లక్ష్మిదేవి తల్లిదండ్రులు నెల్లూరమ్మ, వీరన్న దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. మా అమ్మాయి బోయ లక్ష్మిదేవి క్యాన్సర్ బారిన పడినప్పటినుండి ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఆయన తనయుడు వైసీపీ యువనేత వై.భీమరెడ్డి ఆర్థిక సాయం అందిస్తూ ఆదుకొంటున్నారన్నారు. ఎమ్మెల్సీ మేము సీయంను కలిసి మా పరిస్థితిని వివరించడానికి అవకాశం కల్పించారని ఆయన చేసిన మేలును జీవితాంతం మర్చిపోమన్నారు. ఎమ్మెల్సీ ప్రతినిత్యం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ ఎంతో ఆదరిస్తున్నారని కొనియాడారు. ఎన్ని జన్మలెత్తినా సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి రుణం తీర్చుకోలేమని అంటున్నారు.

కన్నడిగులతో కళకళాడిన ప్రశాంతి నిలయం

కర్ణాటక భక్తులతో కిటకిటలాడుతున్న ప్రశాంతి నిలయం , వయోలిన్ విధ్వాంసుడు అంకుశం కచేరి

కళకారుడికి బాబా చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తి, జులై 22, ప్రభాతవార్త భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి ప్రశాంతి నిలయం కన్నడిగులతో కళకళాడుతోంది. ఉత్తర కర్ణాటకు చెందిన 4 వేల మంది సాయి భక్తులు పర్తియాత్ర చేపట్టి పుట్టపర్తి చేరుకున్నారు. తమ ఆరాధ్యదైవం శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. బాబా దివ్యవైభవాన్ని కొనియాడుతూ సంగీత విభావరి భక్తి గేయాలాపనలు ఆలపించారు. బాబా కృపమానవళిపై ఉండాలని వేడుకున్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయం తరువాత కర్ణాటక రాష్ట్రంతో బాబాకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడమే తమకు శిరోధార్యమన్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం అంకుష్‌నాయక్ బృందం వయోలిన్ కచేరి భక్తులను మంత్రముగ్ధులను చేసింది. సాయంత్రం జయంతీర్థ మేవండి బృందం భక్తిభజన విభావరి శేష భక్తుల్ని విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాకారులకు ఆర్.జె.రత్నాకర్ బాబా చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు.

రేషన్ డిపో తనిఖీ చేసిన కమిషనర్

తనిఖీ చేస్తున్న కమిషనర్ అరుణ్‌కుమార్

బెలుగుప్ప, జులై 22 ప్రభాతవార్త బెలుగుప్ప మండల పరిధిలోని అనిమిరెడ్డిపల్లి గ్రామంలో 33వ రేషన్‌షాపును ఐఎఎస్ ఆఫీసర్ హెచ్.అరుణకుమార్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. సరైన సరుకులు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ వేసే కార్మికులు ఇంటింటికీ రేషన్‌ను అందిస్తున్నారా లేదా అని ఆ గ్రామ సర్పంచు మారుతమ్మను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలని ఆ షాపు యజమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, డిఎస్ఓ శోభారాణి, తహశీల్దారు ఓబులేసు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్ అరుణ్ బాబు

కూరగాయలను పరిశీలిస్తున్న కలెక్టర్

గోరంట్ల,జూలై 22,ప్రభాతవార్త: మండల పరిధిలోని మందలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల,కాజపురం కస్తూరిబా గాంధీ పాఠశాలలను శనివారం జిఆల్ల కలెక్టర్ అరుణ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు.పాఠశాల రికార్డులను,విద్యార్థుల హాజర పట్టికనే తనిఖీ చేశారు.అనంతరం భోజనం మోనూ ప్రకారం పుడుతున్నారా? లేదా ? ఈ రోజు బంగాల తుంప పళ్లెం ఎందుకు చేయలేదని ఇదే పునరావృతం అయితే

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

చర్యలు తప్పవని, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో స్వయంగా ఆయన కోన్నిప్రశ్నలు అడిగిసమాదానాలు తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ తెలుగుభాషా పట్టుతోపాటు ఇంగ్లీష్ పై కూడా శ్రద్ద వహించాలని,ఇప్పుడి నుండి కష్టపడి చదివితే మంచి విజయాలు సాధించవచ్చని విద్యార్థులకు తెలిపారు.స్టాక్‌రూములో నిలువఉంచిన సరుకులను,కూరగాయలను పరిశీలించారు.కోడిగుడ్లు,అరటిపండ్లను ఎప్పటికప్పుడు తాజాగాఉన్న వాటిని అందిచాలని భోజనంఏజేన్సి నిర్వహకులకు సూచించారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు,ప్రమీలాముసలిరెడ్డి,ఏపి ఎన్జీఓఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ శిరీష,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

12 లక్షల మొక్కల పంపిణీకి శ్రీకారం

- డివిజనల్ ఫారెస్ట్ అధికారి శ్యామల

మాట్లాడుతున్న డిస్టిక్ ఫారెస్ట్ అధికారి శ్యామల

పుట్టపర్తి టౌన్, జులై 22, ప్రభాతవార్త వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీసత్యసాయి జిఆల్ల వ్యాప్తంగా 12 లక్షల మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని డివిజనల్ ఫారెస్ట్ అధికారి శ్యామల తెలియజేశారు. శనివారం ఆమె మాటాల్డఉతూ, జిల్లా వ్యాప్తంగా 14 నర్సరీలలో వివిధ రకాల మొక్కలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నర్సరీలలో పెంచిన మొక్కలను రైతులకు సబ్సిడీతో అందిస్తామన్నారు. 10 రూపాయల మొక్కను 7 రూపాయలకే ఇస్తామని, ఎర్రచందనం, టేకు, నారావేపి, కానుగ, వేప, చింత, గుల్‌మోహర్, సరుగుడు సీమసింత ఉసిరి, నేరేడు, బ్యాంబో, రేలరైన్ ట్రీ, దానిమ్మ, తాపాసి, మద్దిరావి, వెలగ, జామ, మారెడు, నిమ్మ, రోస్‌వుడ్, బాదం, ఖర్జూర, మునగ,గంగరావి, సపోట, బంకిర్‌కి, శ్రీగంధం తదితర 44 రకాల మొక్కలు నర్సరీలో లభ్యమౌతాయన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి ఎర్రచందనం, టేకు పెంచుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, ఎర్రచందనం మొక్కలను 20 యేళ్ళు సంరక్షిస్తే రైతులకు మంచి లాభసాటిగా ఉంటుందన్నారు. ఎర్రచందనం టన్ను 36 లక్షల ధర పలుకుతుందని, టేకు, శ్రీగంధం కూడా మంచి ధర పలుకుతుందన్నారు. ఎర్రచందనం, టేకు కనగానపల్లి, జి.ఎన్.పల్లి, సాహెబ్ చెరువు, బీడుపల్లి, నర్సరీలలో ఈ ప్రాంతం వారికి లభ్యమౌతాయన్నారు. ఎర్రచందనం పెంచడానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని, అయితే వృక్షాలు కొట్టడానికి మాత్రం అనుమతి అవసరమౌతుందన్నారు. హెక్టార్‌కు 1100 మొక్కలు పెంచుకోవచ్చని, ఎర్రచందనం మొక్కలు ఒక్కటే ఆలస్యమౌతాయని, మిగతా మొక్కలు ఐదారు సంవత్సరాలకే ఏపుగా పెరుగుతాయన్నారు. మొక్కలు తీసుకునే రైతులు డిడిలు కట్టి చలానా సమర్పించాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన మొక్కలు తీసుకెళ్ళవచ్చన్నారు. పెనుకొండ, కదిరి ప్రాంతాల్లో ఆ ప్రాంతాల్లోని నర్సరీల్లో మొక్కలు పొందవచ్చన్నారు.

అంగన్వాడి భవన నిర్మాణంకు భూమి పూజ

గుమ్మగట్ట,జూలై 22,ప్రభాతవార్త: మండల పరిధిలోని బిటిపి గ్రామంలో సుమారు 16 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న అంగన్వాడి భవనం పనులకు శనివారం ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్ కాపు భారతి,జడ్పిటిసి మహేష్,ఎంపీపీ భవాని,క్లాస్ వన్ కాంట్రాక్టర్లు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు గౌని లక్ష్మికాంతరెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందులు భూమి పూజ చేశారు.నాడు నేడు పథకం కింద సుమారు 16 లక్షల రూపాయలను అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలుతీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని,జడ్పిటిసి మహేష్,వైస్ ఎంపీపీ రామకృష్ణ,జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గౌని లక్ష్మికాంతరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సుధారక్ రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్రకార్యదర్శి బిటిపిగోవిందు,పల్లకిరెడ్డి,బిటిపి వన్నూరస్వామి, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సూపర్వైజర్ అంజినమ్మ,అంగన్వాడి కార్యకర్తలు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమి చేస్తున్న విప్ కాపు తదితరులు

జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి,లబ్దిదారులకు ధృవపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, జూలై 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని తవళం మర్రి గ్రామ సచివాలయం నందు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పొల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. తవలంమర్రి సచివాలయం పరిధిలో పలువురు ఎమ్మెల్యేకు దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో జూలై నెల 1వ తేది నుండి నిర్ణీత తేదిల నందు రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల పరిధిలో నిర్వహించబడుతున్న జగనన్నసురక్ష కార్యక్రమం జూలై 31వ తేది వరకు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందజేసు న్నటువంటి సేవలను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ అధికారులు నిర్ణీత తేదినాడు సచివాలయ నందు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపడం. నిర్ణీత తేది కంటే మునుపే వాలంటీర్ ప్రతి గడపను సందర్శించి ప్రజా అవసరాలను నమోదు చేయడం, నమోదు చేసినటువంటి వాటిని జగనన్న సురక్ష కార్యక్రమం నాడు ప్రజలకు అందజేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె. రమణారెడ్డి,వైస్ ఎంపిపి నారాయణస్వామి, ఎంపిడిఓ శకుంతల, తహసిల్దార్ రవికుమార్,జేసిఎస్ కన్వీనర్ రాజప్ప, సిందిల్ విండో అధ్యక్షులు కె. జయచంద్రారెడ్డి, తవళంమర్రి సర్పంచ్ కృష్ణారెడ్డి, పంతులచెరువు సర్పంచ్‌రమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి యాదవ్, పంఛాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్,మాజీ సర్పంచ్ బోలేసుధాకర్, గృహ సారథులు, ఆదినారాయణరెడ్డి, నాగభూషణ,అనిత, వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న మసీదు నిర్మాణ నిధులు మంజూరు చేయండి

- మంత్రిని కోరిన వేణురెడ్డి, మసీదు కమిటీ

మంత్రితో మాట్లాడుతున్న వేణురెడ్డి, నూరుల్లాఖాన్

హిందూపురం, జూలై 22 ప్రభాతవార్త పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వున్న జామియామసీదు నిర్మాణానికి గత ప్రభుత్వం 2.50 కోట్లు కేటాయిస్తున్నట్లు అధికారికంగా జిఒ విడుదల చేసినప్పటికి ప్రభుత్వం మారిన క్రమంలో ఈ నిధులు ఇప్పటి వరకు మంజూరు కాలేదని జామియా మసీదు కమిటీ అధ్యక్షులు నూరుల్లాఖాన్, ఇతరసభ్యులు రాష్ట్రమంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వివరించారు. హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక భర్త వేణురెడ్డి ఆధ్వర్యంలో మసీదు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా వాహనాల్లో ఇక్కడి నుండి శనివారం తాడిపత్రి పర్యటనకు వచ్చిన మంత్రిని కలిశారు. సమస్యను విన్న మంత్రి పెద్దిరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు తప్పకుండా కృషి చేస్తానని హామి ఇచ్చారు.

రీలర్ల ఇన్సెంటీవ్ విడుదల చేయండి : పట్టు రీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా అందించే మొత్తం రెండేళ్లుగా పెండింగ్‌లో వుందని దీంతో హిందూపురంతో పాటు ఇతర ప్రాంతాల్లోని రీలర్లందరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంఘం నాయకులు మంత్రి వద్ద తమ సమస్యను విన్నవించుకున్నారు. ఇటీవల పట్టు రీలర్ల సంఘం సమావేశానికి వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు హాజరైన సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ క్రమంలో మంత్రి వద్దకు రీలర్లను వెంటతీసుకుని వేణురెడ్డి, చల్లపల్లి బాబురెడ్డిలు మంత్రిని కలిశారు. కిలో దారానికి 135 రూపాయల ఇన్సెంటీవ్ ఇవ్వాల్సి వుందని చెప్పారు. హిందూపురం ప్రాంతంలో 200మంది రీలర్లకు గాను 3.34 కోట్ల రూపాయల బకాయిలు వున్నాయని చెప్పారు. వెంటనే స్పందించిన మంత్రి పట్టుపరిశ్రమశాఖ కమీషనర్‌కు ఫోన్ చేసి 6 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే గని, నాయకులు కొటిపి హనుమంతరెడ్డి, ఆనంద్‌రెడ్డి, రీలర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

జల్లెడ పట్టి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే..

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జులై 22 ప్రభాతవార్త రాష్ట్రంలో అర్హులెవరికీ అన్యాయం జరగకూడదన్న ఉద్దేశ్యంతో జల్లెడ పట్టి మరీ అర్హులను గుర్తిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గాంధీ నగర్, ఆదర్శనగర్, నారాయణపురం పంచాయితీల పరిధిలని సచివాలయాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ గడప వద్దకే సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఏ రీతిలో అందుతున్నాయి. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకునేందుకై గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికీ ప్రజా ప్రతినిధులను, అధికారులను పంపించారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలు తీసుకొచ్చిన సమస్యలు సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందిన తీరును విశ్లేశించి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా లబ్దిదారులకు అందించడం జరుగుతోందన్నారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా అర్హులందరికీ న్యాయం చేకూరుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే ధైర్యంగా సీఎంను ఎదుర్కోలేక ప్రతిపక్ష పార్టీలు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలు అసత్య ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదని, 2024 ఎన్నికల్లో మరోమారు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి వచ్చి పోటీ చేసినా వైఎస్ఆర్‌సిపి ఒంటరిగానే ప్రజా బలంతో పోటీ చేస్తుందని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు బాబాఫకృద్దీన్, కమల్‌భూషణ్, దేవితోపాటు లక్ష్మిదేవి, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ మేనిఫెస్టో ప్రచారంలో బికే దంపతులకు అడుగడుగున నీరాజనం

మేనిఫెస్టో పథకాల గురించి తెలియజేస్తున్న బికే దంపతులు

రొద్దం,జూలై 22,ప్రభాతవార్త: రొద్దం మండల కేంద్రంలో సూపర్ సిక్స్ మేనిఫెస్టో ప్రచారంలో బికే దంపతులకు రొద్దం ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు.ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు,వివిధ కమిటీల సభ్యులతో కలసి బికే దంపతులు మేనిఫెస్టోలోని పథకాల గురించి మహిళలకు తెలియజేస్తూ మెయిన్ బజార్ నందు సమవేశంలో బికే పార్థసారథి మాట్లాడుతూ ఈ రోజు ఎక్కడ చూసిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో దౌర్జన్యాలు,దోపిడిలు అరాజకాలు సృష్టిస్తు రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని ఎక్కడ చూసిన అవినీతి పాలన కోనసాగుతుందని జగన్మోహన్‌రెడ్డి పది రూపాయల మాటర్ నొక్కి వంద రూపాయలు గుంజుతున్నాడని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏమి కోనే తినే పరిస్థితి లేదని నిత్యవసర సరుకులు ఆకాశం అంటాయని ఈ రోజు గ్యాస్ ధరలు అకాశాన్ని అంటాయన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధే కనపడుతుందన్నారు.నియోజకవర్గం వ్యాప్తంగా 500 మీటర్లు సిమోంట్ రోడ్లు వేశామన్నారు. చంద్రబాబు నాయుడును రాష్ట్రముఖ్య మంత్రిని చేసుకోం టే సంపదను సృష్టించి మన రాష్ట్రన్ని మన పిల్లల భవిష్యత్తును ముందుకు తీసుకొల్తాడాని అందుకోసమే భవిష్యత్తుకు గ్యారెంటీ అని తెలియజేయడానికి మీ ముందుకు వస్తున్నామన్నాడు.ఇప్పుడున్న ఎమ్యెల్యే నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి చేశాడు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రొద్దం నరసింహులు,శుబ్బరత్నమ్మ,జీపిపి నియుడు, శశిభూషన్,బికే తనయుడు సాయి కళ్యాణ్,చిన్నప్పయ్య, నరహరి,ఈసి హరీష్,అనసూయ,లీలావతి,తులసి, మురళి,చంద్ర